క్లుప్తంగా

పెద్దమ్మతల్లి బోనాలు



పెద్దపల్లిరూరల్: 'పెద్దమ్మతల్లి.. మా పిల్లాపాపలను సల్లంగ చూడమ్మా' అంటూ పట్టణంలోని ముదిరాజ్ కులస్తులు గురువారం పెద్దమ్మ బోనాలు జరుపుకున్నారు. మహిళలు బోనాలతో ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు చెల్లించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య, నాయకులు జంగ చక్రధర్‌రెడ్డి, నర్సింగం పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



ఆయిల్‌బాల్స్ వేయిస్తున్న డిప్యూటీ కమిషనర్

ఫెర్టిలైజర్‌సిటీ: నగరపాలక సంస్థ 21వ డివిజన్ పరిధిలో లక్ష్మీపురం గ్రామంలో 100రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్లపై ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి మాట్లాడుతూ వర్షాకాలంలో సంభవించే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా ఉండేందుకు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిలిచిన ప్రదేశాల్లో ఆయిల్‌బాల్స్ వేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగు నాగభూషణం, శానిటరీ సూపర్‌వైజర్ ఆడెపు శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మధుకర్, శ్రీకాంత్, ఆర్పీలు శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

స్వశక్తి మహిళల మానవహారం

కోల్‌సిటీ: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్వశక్తి మహిళలు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది కలిసి గాంధీచౌక్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. స్థానిక మార్కండేయ కాలనీలో పెరిగిన పిచ్చిచెట్లు, పొదలను తొలగించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కిరణ్, నాగభూషణం, కుమారస్వామి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, సూపర్‌వైజర్లు, మెప్మా సీవోలు ఊర్మిళ, ప్రియదర్శిని, ఆర్పీలు పాల్గొన్నారు.

25న పెద్దపల్లికి మందకృష్ణ రాక

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలోని దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని దివ్యాంగ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు గోపాల్ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో గురువారం జరిగిన జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లిలో 25న నిర్వహిస్తున్న సదస్సుకు మందకృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. నాయకులు రాజేందర్, నరేశ్, అమీన్, మల్లీశ్వరి, శంకరయ్య, రఘు, సంపత్, రమేశ్, గౌస్‌పాష, తిరుపతి, సంపత్ ఉన్నారు.



మంథని: దర్శనానికి వచ్చిన భక్తులు



జూలపల్లి: గురుపూజ చేస్తున్న భక్తులు



జ్యోతినగర్: పూజలు చేస్తున్న భక్తులు

గురుపౌర్ణమి వేడుకలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని శాంతినగర్‌లో గల సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు.

మంథని: వ్యాస పూర్ణిమ వేడుకలను మంత్రపురిలో ఘనంగా నిర్వహించారు. మంథనిలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ మారుపాక సత్యనారాయణ, కొల్లారపు వెంకటరాజం శర్మను ప్రముఖ క్రికెట్ కామెంటర్లు మహావాది సుధీర్, విజయ్ సన్మానించారు. మంథనిలోని మహాలక్ష్మీ ఆలయంలో వ్యాస పూర్ణిమ సందర్భంగా అమ్మవారి ఆలయంలో శాకాంబరి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. పూజారులు మారుపాక ప్రశాంత్ శర్మ, రామగుడు శ్రీనివాస్ ఉన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంలోని రాజయోగీశ్వర సంక్షేమాశ్రమ గురుపీఠంలో గురు పూజోత్సవం నిర్వహించారు. ఆశ్రమ గురుపీఠ అధ్యక్షుడు సత్యానంద శ్రీకన్నం సత్యనారాయణ గురుపూజ చేశారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ సాయి సేవాసమితిలోని సాయి ఆలయంలో అర్చకులు కృపాల్ శంకర్‌శాస్త్రి పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు.



యైటింక్లయిన్‌కాలనీ: పూజలు చేస్తున్న భక్తులు

యైటింక్లయిన్‌కాలనీ: కార్పొరేషన్ యైటింక్లయిన్ కాలనీలోని శ్రీసత్యసాయి మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సేవాసమితి కన్వీనర్ ఎస్.రమేశ్, సుబ్బారావు, మహేందర్‌రెడ్డి, బుగ్గాజి, కిష్టయ్య, లక్ష్మీనారాయణ, భాస్కర్, మల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్‌సిటీ: కార్పొరేషన్ 23వ డివిజన్ గౌతమినగర్‌లోని సాయిబాబా ఆలయంలో గురువారం గణపతి, దత్తాత్రేయ స్వామి, కనకమహాలక్ష్మి, శివాలయంలో ఆలయ అర్చకులు అభిషేకాలు నిర్వహించారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.



ఫెర్టిలైజర్‌సిటీ: దత్తాత్రేయస్వామికి పూజలు

రామగుండం: స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కన్నూరి సతీశ్‌కుమార్, ప్రతినిధులు కోరబోయిన సాంబయ్య, స్వామి, సిరికొండ కోటి, నాగులు, సంతోష్, పవన్‌సింగ్, పూజారి శ్రీనివాస్‌శర్మ ఉన్నారు.

ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు

గోదావరిఖని: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గోదావరిఖనిలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, నాయకులు మిట్టపల్లి సతీశ్, ఉరకొండ అపర్ణ, కోడూరి రమేశ్, తడగొండ నరసన్న, తోట కుమారస్వామి, పాకాల నరసింహారెడ్డి, సిలువేరు అంజి, అందె రాజ్‌కుమార్‌చారి, కుడుముల సంజీవ్, ఈదునూరి చిరంజీవి, జక్కన బాలు, అభిషేక్, బూడిద హర్ష, నరేశ్, జక్కుల పద్మ పాల్గొన్నార

రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



అవగాహన కల్పిస్తున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

గోదావరిఖని: రోడ్డు నిబంధనలు అతిక్రమించి ఇష్టానుసారంగా వ్యవహరించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. పలు కూడళ్లలో గురువారం ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక రమేశ్‌నగర్, ఫైవింక్లయిన్, తిలక్‌నగర్, గాంధీచౌక్, మార్కండేయకాలనీ, బస్టాండ్ ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా వెళ్తున్న వాహనాలను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అధిక శబ్దం చేసే సైలెన్సర్లను తొలగించారు. ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీపై వాహనదారులకు అవగాహన కల్పించారు. తనిఖీల్లో ఎస్‌ఐ భూమేశ్, రమేశ్, అనూష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గీత కార్మికులు ఈతమొక్కలను కాపాడాలి

జూలపల్లి: గీత కార్మికుల సంక్షేమానికి ఉపాధిహామీ పథకంలో నాటుతున్న ఈత మొక్కలను గీత వృత్తిదారులు కాపాడుకోవాలని పెద్దపల్లి అబ్కారీశాఖ ఎస్‌ఐ జీవన్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద ఉన్న స్థలంలో వనమహోత్సవంలో భాగంగా ఈజీఎస్, అబ్కారీశాఖ ఆధ్వర్యంలో వెయ్యి ఈతమొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీవో అనిల్‌రెడ్డి, గీత కార్మిక సంఘం అధ్యక్షుడు అమరగాని పర్షయ్యగౌడ్, శ్రీనివాస్, బొంగాని రమేశ్, కనుకయ్య, సెక్రటరీ ముజీబ్, ఫీల్డ్ అసిస్టెంటు నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

యైటింక్లయిన్‌కాలనీ: గురుపౌర్ణమి సందర్భంగా కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని వేంకటేశ్వర స్వామి, శ్రీఅయ్యప్ప స్వామి ఆలయాల్లో గురువారం సింగరేణి ఆర్జీ–2 ఏరియా జీఎం వెంకటయ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాథచార్యులు జీఎం పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి అర్చన, హారతి, తీర్థప్రసాదాలు అందజేశారు. అయ్యప్ప ఆలయ అర్చకులు దేవ్‌ప్రకాశ్ పాండే జీఎం దంపతులకు స్వామివారి ఆశీస్సులు అందజేశారు. ఆర్జీ–2 అధికారులు పాల్గొన్నారు.

జనక్‌ప్రసాద్‌కు సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

గోదావరిఖని: రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్‌గా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జనక్‌ప్రసాద్‌ను గురువారం ఘనంగా సన్మానించారు. స్థానిక జనక్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించారు. సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సదానందం, వికాస్‌కుమార్‌యాదవ్, ఏనుగు రవీందర్‌రెడ్డి, లక్ష్మీపతిగౌడ్, దాస్, ఆరెపల్లి శ్రీను, రాజయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి మంత్రి పరామర్శ



పరామర్శిస్తున్న మంత్రి లక్ష్మణ్‌కుమార్

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు అడిచెర్ల రాజేశం తండ్రి ఓదెలు వారంక్రితం అనారోగ్యంతో మృతి చెందారు. కాగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రాజేశం కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. నాయకులు జక్కని మల్లేశం, కొమ్మ రాజేశం, ప్రసాద్, చిప్ప శంకరయ్య, గన్ను రాజు ఉన్నారు.

మంత్రిని కలిసిన జూలపల్లి కాంగ్రెస్ నాయకులు..

అబ్బాపూర్‌కు వచ్చిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నాయకులు కోరెపు సంపత్, సంతోష్‌యాదవ్ ఉన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను వివరిద్దాం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, ఆ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదామని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఉప్పు రాజ్‌కుమార్, మర్కు లక్ష్మణ్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

పెద్దపల్లిరూరల్: జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో టీఎన్‌జీవోల సంఘం నాయకులు నిర్వహించిన శిబిరంలో పలువురు ప్రభుత్వోద్యోగులు గురువారం రక్తదానం చేశారు. టీఎన్‌జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ రాజ్‌గోపాల్, ఉద్యోగసంఘ నాయకులు, లయన్స్‌క్లబ్ నాయకులు సత్యనారాయణ, రమేశ్, రాంకిషన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• మెగా వైద్య శిబిరం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి టీఎస్ ట్రాన్స్‌కో కార్యాలయం ఉద్యోగులు, సిబ్బందికి గురువారం కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వైద్యులతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆస్పత్రి హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బాలు, బొంగోని హరీశ్, రమేశ్ పాల్గొన్నారు.

• కేజ్‌వీల్స్ ట్రాక్టర్లకు జరిమానా

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మడక, కనగర్తి గ్రామాలకు చెందిన ఆముదాల తుకారం, కొట్టె దినేశ్‌కు చెందిన కేజ్‌వీల్స్ ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై రమేశ్ పేర్కొన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా కేజ్‌వీల్స్‌తో రోడ్లపై తిరుగుతుండగా పట్టుకొని తహసీల్దార్‌కు అప్పగించారు. ట్రాక్టర్‌కు రూ.500 చొప్పున తహసీల్దార్ జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

• గోశాలకు పశువుల తరలింపుపై చర్యలు

కోల్‌సిటీ: రోడ్లపై తిరుగుతున్న పశువులను గోశాలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ (ఎఫ్‌ఏసీ) జె.అరుణశ్రీ తెలిపారు. యజమానులు రోడ్లపై తిరుగుతున్న తమ పశువులను మూడు రోజుల్లోగా తరలించుకుపోవాలని ఆమె ఆదేశించారు.

• ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

రామగుండం: ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం ఫొటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రామగుండం, ఎన్టీపీసీ, ఎఫ్‌సీఐ, అంతర్గాం ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్శనపల్లి రాజు, కార్యదర్శి గుమ్ముల నవీన్‌కుమార్, కోశాధికారి శివశంకర్, వినయ్‌సాగర్, వేణునాయక్, నరేశ్, మెహరాజ్, సాయిచరణ్, రవి, రామస్వామి, శంకర్, రామలింగు, కనకపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

• చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని నారాయణరావుపల్లికి చెందిన వీరగొని లక్ష్మయ్య (69) ఆత్మహత్య చేసుకోగా గురువారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై శ్రావణ్‌కుమార్ వివరాల ప్రకారం నారాయణరావుపల్లికి చెందిన లక్ష్మయ్య మున్సిపల్ పరిధిలోని పూసాలలో ఉంటున్నాడు. మద్యానికి బానిసైన లక్ష్మయ్యను మద్యం మానేయాలని కుటుంబసభ్యులు కోరడంతో మనస్తాపం చెంది 8న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడి భార్య వసంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు.

• వర్షాలు కురవాలని పూజలు

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ రాజులగుట్టపై వెలసిన రాజుల దేవునికి రైతులు మొక్కులు చెల్లించారు.

• స్థానిక ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలి

జూలపల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి బీఆర్‌ఎస్ అభ్యర్థులు విజయం సాధించేందుకు కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ పిలుపునిచ్చారు. మండలంలోని నాగులపల్లెలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు కంది చొక్కారెడ్డి, లక్కాకుల శ్రీనివాస్, మల్లారపు అంజయ్య, మహేశ్, గండు సత్యనారాయణ, నర్సింగం, ఉపేందర్ పాల్గొన్నారు.

• క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

మంథనిరూరల్: మంథని మండలం చిల్లపల్లిలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్ ప్రారంభించారు. గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొట్ల ప్రవీణ్ తండ్రి బొట్ల శంకరయ్య స్మారకంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బెస్తపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేడి నరేశ్, గాజులపల్లి మాజీ ఉపసర్పంచ్ దాడి క్రాంతికుమార్, సిరిపురం యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కపాక శ్రావణ్, దుబ్బపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేశ్, గుంజపడుగు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మబ్బు చంద్రువిజయ్ పాల్గొన్నారు.


• ఈవోపై దాడిచేసిన వారిపై చర్య తీసుకోవాలి

ఓదెల: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో పనిచేసే ఈవో రమాదేవిపై దాడిచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విశ్వబ్రాహ్మణసంఘం జిల్లా అధ్యక్షుడు కట్ట రాజనందం, కోశాధికారి నాగవెల్లి శ్రీమన్నారాయణ కోరారు. ఓదెలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.

• ఓదెల మల్లన్న ఆలయం ఎదుట నిరసన

ఓదెల: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈవోపై దాడిని ఖండిస్తూ ఓదెల మల్లన్న దేవస్థానం సిబ్బంది ఆలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. ఈవో బి.సదయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీల్లో ప్లాస్టిక్ కవర్లు వేయొద్దు



సూచనలు చేస్తున్న కమిషనర్ రమేశ్

సుల్తానాబాద్: ప్రజలు డ్రైనేజీల్లో ప్లాస్టిక్ కవర్లు, గాజు సీసాలు వేయొద్దని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేశ్ సూచించారు. పట్టణంలో 100రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని కాలనీలు స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. తడి, పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని రోడ్లన్నీ పరిశీలించి వర్షపు నీరు నిలవకుండా చూడాలని శానిటేషన్ సిబ్బందికి సూచనలు చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఆర్పీ రేణుక, శానిటేషన్ సిబ్బంది రాజ్‌కుమార్, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.



గోదావరిఖని: అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం మట్టిని తీసిన కాంట్రాక్టర్ అలానే రోడ్డుపై వదిలేశారు. రోడ్డుపైనే మట్టిని వదిలేయడంతో వర్షాలకు బురదమయంగా మారి చాలా మంది బైక్‌లపై వెళ్లే వారు జారి పడి గాయాలపాలయ్యారు. అధికారులు చొరవ తీసుకుని మట్టిని తొలగించాలి.
– రాజేశం, 8వ డివిజన్, గంగానగర్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న రాజారెడ్డి

గోదావరిఖని: సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. గురువారం ఇల్లెందు క్లబ్‌లో డైరెక్టర్(పా) గౌతం పొట్రూకు వినతిపత్రం అందజేశారు. సింగరేణి కార్మికులందరికీ నయా పైసా ఖర్చు లేకుండా, కంపెనీకి భారం పడకుండా ప్రభుత్వానికి లాభం చేకూర్చేలా సొంతిల్లు అమలు చేయవచ్చన్నారు. రూ.450 కోట్లతో 1,003 క్వార్టర్లు నిర్మిస్తామని, అందుకు 50ఏళ్ల పైబడిన క్వార్టర్లు కూల్చి వాటి స్థానంలో డబుల్ బెడ్రూంలు నిర్మిస్తామని యజమాన్యం చెబుతోందన్నారు. సంస్థలో దాదాపు 60శాతం 50ఏళ్ల పైబడిన క్వార్టర్లే ఉన్నాయని, వెయ్యి క్వార్టర్లకు రూ.450 కోట్లు అవుతున్నాయన్నారు. కాలం చెల్లిన క్వార్టర్లు కూల్చి డబుల్‌బెడ్రూంలు నిర్మిస్తే ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయో యజమాన్యం ఆలోచించాలన్నారు. సంస్థ ఎకరం స్థలం కేటాయిస్తే కార్మికునికి రూ.22 లక్షల్లో ఇల్లు కట్టేలా తాము ప్లాన్ చేయించి ఇల్లు కట్టి చూపిస్తామన్నారు. కంపెనీ, కార్మికుడికి భారం పడకుండా తమ వద్ద ప్లాన్ ఉందని, అమలు చేయించి చూపిస్తామన్నారు. నాయకులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, ఆసరి మహేశ్, గౌస్, వంగల రామన్న, నంది నారాయణ, సమ్మయ్య, దుర్గాప్రసాద్, జంగాపల్లి మల్లేశ్, జనార్దన్, లక్ష్మణ్, శ్రీకాంత్, రామన్న, సందీప్ పాల్గొన్నారు.

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి



ఉద్యోగులకు తాళం చెవి అందిస్తున్న జీఎం ఎన్.సుధాకర్‌రావు

రామగిరి: యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు ఆదేశించారు. ఆర్జీ–3 ఏరియా ఓసీపీ–2 ఎస్‌అండ్‌డీ విభాగం బీఈఎంఎల్ కంపెనీకి చెందిన రూ.4.91కోట్ల విలువ గల 6.5 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల నూతన షావెల్ యంత్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. భద్రత నియమాలు పాటించడంలో అలసత్వం ప్రదర్శించొద్దన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కె.సంపత్, కోట రవీందర్‌రెడ్డి, ప్రాజెక్టు అధికారి సీ.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ కార్యదర్శి రామిండ్ల మనోహర్, బీఈఎంఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సంఘాల నాయకులు

గోదావరిఖని: బొగ్గు గనుల్లో ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ నాగేశ్వర్‌రావు సూచించారు. ఆర్జీ–1 ఏరియా 19వ, రక్షణ త్రైపాక్షిక సమావేశం గురువారం ఇల్లెందుక్లబ్‌లో నిర్వహించారు. ముందుగా గనిప్రమాదాల్లో మృతిచెందిన కార్మికుల ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. ప్రమాదాల నియంత్రణకు రక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఏరియాలో రక్షణ, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య అధ్యక్షతన వహించగా, డీఎంఎస్ రాజ్‌కుమార్, సింగరేణి ఆపరేషన్స్ డైరెక్టర్ ఎల్‌వీ సూర్యనారాయణ, కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, మెకానికల్ డీడీఎంఎస్ దిలీప్‌కుమార్, ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, రీజియన్ సేఫ్టీ జీఎం ఎస్.మధుసూధన్, రెస్క్యూ జీఎం కె.శ్రీనివాస్‌రెడ్డి, ఏరియా రక్షణ అధికారి సాయిప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఏజెంట్స్ చిలుక శ్రీనివాస్, ఎల్.రమేశ్, పీవో రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గురువులకు సత్కారం



పెద్దపల్లిరూరల్: గురువులకు సత్కారం



సుల్తానాబాద్: సన్మానిస్తున్న అశోక్‌రావు

పెద్దపల్లిరూరల్: మండలంలోని పెద్దబొంకూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల హెచ్‌ఎం రామగిరి సుదర్శనంతో పాటు ఉపాధ్యాయులను గ్రామస్తులు గురువారం సత్కరించారు.

పెద్దపల్లిరూరల్: వివిధ రంగాలకు చెందిన గురువులను బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి సత్కరించారు. కవి లక్ష్మ య్య, రిటైర్డ్ టీచర్లు కృష్ణమాచార్యులు, లక్ష్మణ్, శారద, రిటైర్డ్ లెక్చరర్ మారుతీరాజు, ఆధ్యాత్మికవేత్త శ్రవణ్‌కుమార్, సదాశయ ఫౌండేషన్‌కు చెందిన విజయసారథి, లింగమూర్తి, భీష్మచారిని సత్కరించారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా గురువులను, పండితులను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్‌రావు ఆధ్వర్యంలో సన్మానించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి సొదరి మహేందర్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లంక శంకర్, తిరుపతి, నాగేశ్వర్, కుమార్ పాల్గొన్నారు.

గోదావరిఖనిటౌన్: గురుపౌర్ణమిని పురస్కరించుకొని గురువారం స్థానిక స్పెక్ట్రా పాఠశాలలో బీజేపీ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ సాయిలీల, ఉపాధ్యాయులను బీజేపీ నాయకురాలు సోమారపు లావణ్య సత్కరించారు. నాయకులు శివాజీ, మంజు, కిషన్‌రావు, శ్రీనివాస్, కె.లక్ష్మణ్, అశోక్‌రావు పాల్గొన్నారు.